


## 3 టన్నుల కోడి వ్యర్థాలు స్వాధీనం : కేసు నమోదు



**పెదపాడు, మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి నూజివీడు డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ ఆదేశాలపై వాహన తనిఖీలను నిర్వహించారు. కోడి వ్యర్థాల వ్యాన్ ను పెదపాడు మండలం, వెంకటాపురం గ్రామ శివారు వద్ద పట్టుకుని, 3 టన్నుల కోడి వ్యర్థాలను సీజ్ చేసి సదరు వాహన డ్రైవర్ మరియు వాహన యజమాని మరియు చేపల చెరువు యజమాని అయినా ముద్దాయి లపై కేసు ను నమోదు చేసి కేసు దర్యాప్తు చేయడం జరుగుతుంది. అదేవిధంగా సదరు కోడి వ్యర్థాలను ధ్వంసం చేయడం జరుగుతుంది అని చల్లా కృష్ణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పెదపాడు పోలీస్ స్టేషన్ వారు తెలియజేశారు.

17వ
నేటి దినపత్రిక
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం, 1 అక్టోబర్ 2023


### దేశంలోనే మొట్టమొదటి సారిగా

# జగనన్న ఆరోగ్య సురక్ష

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు**





**భీమడోలు,మేజర్‌న్యూస్ :** దేశస్థాయిలో మొట్టమొదటి సారిగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా సమగ్ర ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాన్ని చేపట్టిన ఘనత రాష్ట్రానికి దక్కిందని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు.భీమడోలు మండలం సూరప్పగూడెం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో కలెక్టర్ శనివారం ప్రారంభించారు కార్యక్రమంలో ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు పాల్గొన్నారు. తొలుత జగనన్న సురక్ష కార్యక్రమం కోసం ప్రత్యేకించిన వివిధ విభాగాలను, వారి పనితీరును కలెక్టర్ పరిశీలించారు ఇదేవిధంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్ ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా 477 గ్రామాల్లో 168 మంది ప్రత్యేక వైద్య నిపుణులు, 160 మంది సిబ్బంది తమ సేవలను అందిస్తున్నారని తెలిపారు .దీనిలో నమోదైన ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు తెలిపారు దీనిలో భాగంగా వైద్యం పొందిన వ్యక్తి ఆరోగ్యవంతుడిగా తిరిగి ఇంటికి చేరేంతవరకు అత్యున్నత ఉన్నత స్థాయి వైద్యం అందుతుందన్నారు ఇదే క్రమంలో మరింత ఉన్నతస్థాయి సేవలు కోసం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రోగులకు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ వైద్యశాల ల ద్వారా వైద్యం అందుతుందన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం విద్యతో పాటు వైద్యానికి ప్రాధన్యత ఇస్తుందన్నారు ఇదే క్రమంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ,ప్రజా రంజన పాలన కోసం అనేక పథకాల అమలు చేస్తున్న తీరు గురించి ఆయన వివరించారు. ప్రభుత్వం ప్రతి ఒక్కరికి నాణ్యమైన ఉన్నత స్థాయి వైద్యం అందుబాటులోనికి తెచ్చేందుకు వివిధ పథకాలను అమలు చేస్తుందని దీనిలో ఒకటి జగనన్న ఆరోగ్య సురక్ష పథకమని తెలిపారు. ఈకార్యక్రమంలో డిసిఎంవో డాక్టర్ పాల్ సతీష్‌కుమార్,డిఎంహెచ్ డాక్టర్ శర్మిష్ట ఆర్డిఓ ఖాజావలి , జడ్పిటిసి తుమ్మకుంటి భవాని రంగ,ఎంపిపి కనుమాల రామయ్య, ఎ.ఎం.సి. చైర్ పర్సన్ ఇంజేటి నీలిమ, ఎంపిటిసి. ఇ.జూనియర్,సర్పంచ్ బాలాజీ నాయుడుతో పాటు పలువురు అధికారులు ,అనధికార ప్రముఖులు పాల్గొన్నారు.

### నిరుపేదలకు జగనన్న

# ఆరోగ్య సురక్ష వరం

**- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష నిరుపేద కుటుంబాలకు ఒక వరం, ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు.శనివారం స్థానిక పురపాలక సంఘ పరిధిలో పొట్టి శ్రీరాములు బాలిక ఉన్నత పాఠశాలలో 11,12 ఎ,12 బి1 3,15,16,17,18 వార్డులకు సంబంధించి నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి ఆకస్మిక తనిఖీ చేశారు. శిబిరం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, ఓపి రిజిస్ట్రేషన్, స్పాట్ రిజిస్ట్రేషన్, ఐటి రూమ్, వైద్యుల కేటాయింపు, ల్యాబ్, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సహాయ కేంద్రం, వైద్యుల గదులు, మందులిచ్చే కౌంటరు, న్యూట్రిషన్ స్టాల్, కంటి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టరు సందర్శించారు. అక్కడకు వచ్చిన పేషంట్లతో జిల్లా కలెక్టరు మాట్లాడారు. మీరు ఏ ఇబ్బందితో వచ్చారు, మీ ఇంటికి సర్వే సిబ్బంది వచ్చారా అని జిల్లా కలెక్టరు ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో అన్ని సచివాలయాల పరిధిలో శిబిరాలను నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఫ్యామిలీ డాక్టరు విధానం ద్వారా ఇప్పటికే వైద్యాన్ని ప్రజలవద్దకు చేర్చిన ముఖ్యమంత్రి, ఆరోగ్య సురక్ష ద్వారా స్పెషలిస్టు సేవలను సైతం గ్రామాల్లోకి తెచ్చారని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమీషనరు యం శ్యామల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి మహేశ్వరరావు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె మల్లికార్జున రావు, అదనపు డిఎంహెచ్వో బి భాను నాయక్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటరు డా .కీర్తి కిరణ్, తహశీల్దారు వై రవికుమార్, జిల్లా రెడ్ క్రాస్ సంఘం అధ్యక్షులు డా. రామభద్రి రాజు, వైద్యాధికారులు, సచివాలయం, ఏఎన్ఎంలు, పురపాలక సంఘం వైద్య , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 175 సెల్ ఫోన్లు స్వాధీనం





**- రూ.36 లక్షల 75 వేలు విలువ**
**- పోగొట్టుకున్న వారికి అందించిన జిల్లా ఎస్పీ ప్రశాంతి**

**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా వ్యాప్తంగా 2023 మార్చి నుండి మే నెలలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారికి కొరకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ 9550351100 నెంబర్ ప్రజలకు అందుబాటులో ఉంచిన నేపథ్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాలపై ఏలూరు జిల్లా సి.సి.యస్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ సైబర్ క్రైమ్ పోలీస్ సిబ్బందిలి సంయుక్తంగా 9 వ సారి 175 మొబైల్ ఫోన్‌ల రికవరీ చేశారు. వాటి విలువ రూ.36 లక్షల 75 వేలు ఏలూరులో వివిధ ఫిర్యాదుదారుల మొబైల్ హ్యాండ్ సెట్‌లు దొంగిలించబడిన తప్పిపోయిన మొబైల్ హ్యాండ్ సెట్‌లను ఐఎంఇఐ నెంబర్‌ల ద్వారా స్వీకరించి, ప్రస్తుత వినియోగదారులను కనుగొన్నారు. వివిధ ప్రాంతాల నుండి 175 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. పశ్చిమగోదావరి, ఎన్టీఆర్ జిల్లా, అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, విశాఖపట్నం, తెలంగాణ తదితర ప్రాంతాలన్నీ 36,75,000 ఖరీదు చేసే మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సెల్ఫోన్ పోగొట్టుకున్నటువంటిసెల్‌ఫోన్ యజమానులకు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి అందజేశారు.ఈ కార్యక్రమంలో సి.సి.యస్ పోలీస్ స్టేషన్ సిబ్బందిసెల్ ట్రాఫికింగ్‌హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ సైబర్ సెల్ ఎస్సై రాజా శివ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూజివీడు మున్సిపల్ కౌన్సిల్‌లో తీవ్ర గందరగోళం





**నూజివీడు, మేజర్ న్యూస్ :** పట్టణంలో అంతర్గత రహదారులకు గ్రావెల్ తోలకంపై అధికార వైసిపి, ప్రతిపక్ష టీడీపీ కౌన్సిల్ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. నూజివీడు మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో 16 అంశాలు ఎజెండాలో ప్రవేశపెట్టారు.

నాలుగవ అంశమైన గ్రావెల్ రోడ్లు వేయుట గురించి టిడిపి ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్ లేవనెత్తుతూ కౌన్సిలర్లకు తెలియకుండా పనులు నిర్వహించటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ కుమార్‌కు కూడా గ్రావెల్ తరలించే విషయం తెలియదని చెబుతున్నారని, అధికారులకు తెలియక, ప్రజా ప్రతినిధులకు తెలియక, ఈ పనులకు అజమాయిషీ ఎవరు అంటూ గట్టిగా ప్రశ్నించారు. దీనిపై దుర్గాప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణల మధ్య వాదోపవాదాలు పెరిగాయి.

ఎంతో కాలం నుండి తమ సూచిస్తున్న గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి ముందుకు రానందుకు, చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులకు గౌరవం లేనందున ఈ సమావేశాలు ఎందుకంటూ వాక్ అవుట్ చేస్తున్నామన్న దుర్గాప్రసాద్ ఎజెండా కాపీలను చించి వేసి సమావేశం నుండి బయటకు వచ్చారు. దుర్గా ప్రసాద్ ను అనుసరిస్తూ టిడిపి కౌన్సిల్ సభ్యులు దాసరి వెంకటస్వామి, కొమ్మని విజయ, తిరుమల శెట్టి సాధన లక్ష్మీ స్రవంతి, మలిశెట్టి ప్రియదర్శిని లు కౌన్సిల్ హాలు నుండి వాక్ అవుట్ చేశారు. అనంతరం ఎజెండాలోని మిగిలిన అంశాలపై కౌన్సిల్ సభ్యులు చర్చ కొనసాగించారు.

## వైసీపీ మండల అధ్యక్షులుగా మురళీకృష్ణ



**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** నరసాపురం మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులుగా మండలంలోని యర్రంశెట్టి పాలెం పంచాయతీకి చెందిన దొంగ మురళీకృష్ణ నియమితులయ్యారు. శనివారం నియామకానికి సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ప్రకటన విడుదల అయ్యింది. మురళీకృష్ణ 2016 సంవత్సరం నుండిఅధ్యక్షులుగా కొనసాగుతున్నారు. తాజాగా మరొక మారు నియమిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. 2015 సంవత్సరం నుండి లక్ష్మణే శ్వరం సొసైటీ అధ్యక్షులుగా ఆయన కొనసాగుతున్నారు. మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన మురళి కృష్ణ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కు కృతజ్ఞతలు తెలిపారు. సౌమ్యుడిగా, పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసే మురళీకృష్ణ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ పార్టీ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేలాగా పనిచేస్తానని, పార్టీ అభివృద్ధికి, త్వరలో జరగబోయే ఎన్నికల్లో విజయానికి కృషి చేస్తానని అన్నారు.

## మోడి నిర్ణయాలతో అన్ని రంగాల్లో భారత్ అభివృద్ధి

**- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి చౌదరి**



**కైకలూరు, మేజర్ న్యూస్ :** తొమ్మిదిన్నరేళ్ల ప్రధాని మోడీ పాలనలో తీసుకున్న పలు విప్లవాత్మక నిర్ణయాలతో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో దూసుకువెళ్తోందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. శనివారం సాయంత్రం కైకలూరు మండలం ఆటపాక గ్రామంలో ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్రాల ప్రముఖులు మాజీ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు వేంపాటి విష్ణురావు ఇంట్లో బిజెపి నేతలతో సమావేశమై గారపాటి చౌదరి పార్టీ కార్యక్రమాల పై చర్చించారు. బూత్ స్థాయి నుండి పార్టీ పటిష్టం చేయవలసిన అవసరం ఉందన్నారు. కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించి చెప్పాలని, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంత లబ్ధిదారుల ఇళ్ళ నిర్మాణానికి 1,80,000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న విషయాన్ని,ఉచిత బియ్యం పంపిణీ, జాతీయ రహదారుల అభివృద్ధి, ఉచితంగా వ్యాక్సిన్స్ పంపిణీ, ఒక్క రూపాయి కూడా అవినీతి లేని నీతివంతమైన పాలన గురించి ప్రజలకు తెలిసే విధంగా బిజెపి కార్యకర్తలు, నాయకులు వివరించి చెప్పాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికులుగా పని చేయాలి అని గారపాటి చౌదరి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ, కైకలూరు అసెంబ్లీ కో కన్వీనర్ శ్రీ పామర్తి రాంబాబు,మండల అధ్యక్షులు కట్టా వీరరాఘవులు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కీర్తి వెంకటరాంప్రసాద్, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నర్సాపురంలో మోత మోగించిన 'దేశం' శ్రేణులు



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** నియంత ముందు మొర పెట్టుకుంటే ఫలితం ఉండదు. అధికార మత్తు వదిలేలా మోత మోగించాల్సిందే అంటూ చంద్రబాబు కి మద్దతుగాతెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డప్పులతో మోత మోగించారు. శనివారం రాత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండి శివాలయం గాంధీ బొమ్మ సెంటర్ దాకా తిరిగి మళ్లీ అంబేద్కర్ సెంటర్ వరకు రాత్రి 7 గంటల నుండి 7. 20 వరకు 20 నిమిషాల పాటు ప్యాలెస్ లో ఉన్న సైకో జగన్ కి వినిపించేలా ప్లేటు మీద గరిటతో కొడుతూ ఈలలు వేస్తూ మోత మోగించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుపాల్గొన్నారు.

### అధికారులు పోటీ తత్వంతో

# పని చేయాలి

**- జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి**




**భీమవరం, మేజర్ న్యూస్ :** మెరుగైన ఫలితాలు సాధించేందుకు అధికారులు పోటీ తత్వంతో పనిచేయాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు.

శనివారం స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి మూడవ దశ రీ సర్వే స్టోన్ ప్లాంటేషన్, బిహెచ్ పియస్ డిస్ట్రిబ్యూషన్, రీ సర్వేలోని మ్యూటేషన్లు తిరస్కరణ, ఎలక్షన్, ఇనాం భూములు, ఎస్సైన్డ్ భూములు, సివిల్ సప్లై, అడంగల్ కరెక్షన్స్, జగనన్న కాలనీలు గృహ నిర్మాణాలు, స్థల సేకరణ, టూరిజం ప్రాజెక్ట్స్, స్పందన గ్రీవెన్స్, మీసేవ బియోండ్ ఎస్ఎల్ఎ, వాటర్ టాక్స్, ఓటిసి, సిసిఆర్సి కార్డులు, ఓటిఎస్ రిజిస్ట్రేషన్, పిఎం కిసాన్ తదితర 18 అంశాలపై మండలాల వారీగా సంబంధిత డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా జాయింటు కలెక్టరు సమీక్ష నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా సర్వే అధికారి కె జాషువా, జిల్లా కలెక్టరు కార్యాలయం ఏవో వైకెవి అప్పా రావు, భూ సర్వే తహశీల్దారు సి హెచ్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్



ఏలూరు, మేజర్ న్యూస్ : జాతీయ స్థాయిలో షూటింగ్ బాల్ పోటీలో పాల్గొన్న మరియా జోషిను, వ్యాస రచనలో రాష్ట్రస్థాయిలో రూ.15 వేలు నగదు బహుమతి అందుకున్న తరుణ్, చరణ్, మహేష్ లను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అభినందించారు.శనివారపుపేట జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు శనివారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్నవెంకటేష్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. విజేతలతో ముచ్చటించి వారిలో మరింత స్ఫూర్తిని కలెక్టర్ నింపారు. జిల్లా స్థాయిలో ఆరోగ్య శాఖ నిర్వహించిన క్విజ్ పోటీలో ప్రథమబహుమతి అందుకున్న వైష్ణవి, తనూషలను కలెక్టర్ అభినందించారు.డ్రాయింగ్ పోటీల్లో విశేష ప్రతిభను కనపరుస్తున్న ఎతికరిమి ప్రత్యూషలను కూడా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్యామ్ సుందర్, పాఠశాల ప్రదానోపాధ్యాయుడు జి.ప్రకాష్, ఉపాధ్యాయులు రాజ్ కుమార్, ఇర్షద్ అహ్మద్, ఉమామహేశ్వరీ, జయసుభ, పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బండి పవన్‌కు ఏపీలో బెస్ట్ బిల్డర్ అవార్డు




నూజివీడు, మేజర్ న్యూస్ : నూజివీడుకు చెందిన ప్రముఖ బిల్డర్ బండి పవన్ కు టైమ్స్ బిజినెస్ అవార్డ్స్‌లో భాగంగా పివిఆర్ టీం ఇన్ఫ్రా ప్రాజెక్టు తరఫున బెస్ట్ ప్రాజెక్ట్ ఇన్ బిల్డర్ అవార్డును ఆంధ్రప్రదేశ్ తరఫున అందుకున్నారు.. విజయవాడ నోవాటెల్ లో జరిగిన టైమ్స్ బిజినెస్ అవార్డుల కార్యక్రమంలో బండి పవన్ ప్రముఖ సినీనటి శ్రేయ చేతుల మీదుగా ఈ అవార్డును తీసుకున్నారు.. ఈ సందర్భంగా నూజివీడు మరియు ఏపీలోని బిల్డర్స్ అసోసియేషన్ బండి పవన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు..

## పొరపాట్లు జరగకుండా

# పేదలకు ఆహార ఉత్పత్తులు




### – నిరంతర పర్యవేక్షణ అవసరం : జిల్లా కలెక్టర్

భీమవరం, మేజర్ న్యూస్ : ఆహార ఉత్పత్తులు సక్రమంగా పేదవారికి అందేలా పొరపాట్లను సరిదిద్దుతూ నిరంతర పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సభ్యులను కోరారు.శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం స్పందన సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ తొలి సమావేశం కమిటీ కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో కమిటీ వైస్ ఛైర్మన్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్‌రామ్ సుందర్ రెడ్డి, కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.నూతనంగా ఏర్పాటైన కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ పిప్రశాంతి తొలుత శుభాకాంక్షలు తెలుపుతూ సమావేశాన్ని ప్రారంభించడం జరిగింది. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజిలెన్స్ కమిటీ ఏర్పాటు ముఖ్య ఉద్దేశాన్ని ఆమెసభ్యులకు వివరించారు. ఈ సమావేశాలు ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో, గ్రామ, వార్డు స్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ సమావేశంలో జాతీయ ఆహార భద్రత చట్టం ద్వారా చేపట్టబడిన పథకాలు సమర్థవంతంగా అమలు, నియమ నిబంధనలు ఉల్లంఘనల పై చర్యలు, ప్రభుత్వం అందిస్తున్న ఫోర్టిఫైడ్ రైస్ పై ప్రజలకు అవగాహన వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆమె వివరించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ టి.శివరామ ప్రసాద్, డీఎస్ఓ ఎన్.సరోజ, సభ్యులు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. సుజాత రాణి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని పుష్ప రాణి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిని గణపతి రావు, కమిటీ సభ్యులు మేళం దుర్గాప్రసాద్, శంకర్, గాలి సామ్రాజ్యం, ఎం ఎస్ ఎన్ గుప్తా, జి సి హెచ్ ప్రభాకర్,ఎస్ నాగార్జున, కే దుర్గాప్రసాద్, తదితరులు ఉన్నారు.

## పేదలకు కార్పొరేట్ వైద్యం : ఎమ్మెల్యే 'కొఠారు'



పెదవేగి, మేజర్ న్యూస్ : పేదలకు నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వం లక్ష్యం అని దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. మండలంలో మొండూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శని వారం ఉదయం జగనన్న సురక్షా కార్యక్రమాన్ని ఆయన ప్రప్రథమంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ పూర్తి ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్య మంత్రి జగన్ ఆశయమని తెలిపారు.ఆరోగ్యశ్రీ పథకంలో కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందించడమే జగనన్న సురక్షా పథక ఉద్దేశ్యమన్నారు .దెందులూరు నియోజక వర్గంలో పెదవేగి,పెదపాడు,ఏలూరు,దెందులూరు మండలాల పరిధిలో ఉన్న గ్రామాలలో నిర్వహించే జగనన్న సురక్షా వైద్య శిభిరాలలో ప్రభుత్వం అందించే మెరుగైన వైద్య సేవలను గ్రామీణ,మారుమూల ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు ద్వారకాతిరుమలలో పరిశుభ్రతపై ప్రత్యేక డ్రైవ్



ఏలూరు,మేజర్‌న్యూస్ : స్వచ్ఛతా హి సేవలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమం కింద నేడు ఉదయం 10లకు జిల్లా వ్యాప్తంగా భారీఎత్తున శ్రమదానం చేపట్టా లని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనివిజయవంతం చేయాల న్నారు. ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమీషనర్లకు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులను, అన్నిశాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంల భాగంగా ప్రజా భాగస్వామితో సంపూర్ణ స్వచ్ఛ గ్రామ ప్రాముఖ్యతను ప్రచారం చేస్తూ పారిశుధ్యం పాటించుట ప్రతి ఒక్కరి భాద్యత అని బలోపేతం చేయవలసివుందన్నారు. స్వచ్ఛతా హి సేవా లక్ష్యంగా పరిశుభ్రత, పారిశుధ్య కార్మికుల సంక్షేమంపై దృష్టిసారించే చెత్తరహిత భారతదేశం నెలకోల్పాలనే స్ఫూర్తితో జిల్లాలో స్వచ్ఛంధ శ్రమదాన కార్యక్రమాన్ని నేటి ఉదయం గం.10 నుండి జిల్లాలోని అన్ని బస్ స్టాండ్లు, అన్ని రైల్వే స్టేషన్లు, దేవాలయ ప్రాంగణాలు, పర్యాటక ప్రదేశాలు, పార్కులు, చారిత్రిక స్మారక చిహ్నాలు, నదీ ప్రవాహక ప్రాంతాలు, డ్రైన్లు, మొదలైన జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఈ స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## చంద్రబాబుకు మద్దతుగా మల్లవరం లంకలో పోస్ట్ కార్డు ఉద్యమం




నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యాన్ని కాపాడండి (సేవ్ డెమోక్రసీ, సేవ్ ఆంధ్రప్రదేశ్ ) అంటూ మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తలపెట్టిన పోస్టు కార్డు ఉద్యమానికి పట్టణంలో, గ్రామాలలో పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు నుండి మంచి స్పందన వస్తుంది. ఈ ఉద్యమంలో భాగంగా మండలం లోని మల్లవరం లంక గ్రామంలో శనివారం టిడిపి సీనియర్ నాయకులు తంగెళ్ళ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం లో టిడిపి, జనసేన కుటుంబ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్ కు పోస్ట్ కార్డులు తపాలా ద్వారా పంపి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో యాంత్ర బాలకృష్ణ, కౌరు ఏసురాజు, కవురు గోపాల్, గుత్తుల కాళిదాసు, యాంత్ర పెద్దిరాజు, గూడూరి లక్ష్మి, పాల పార్వతి, పితాని జ్ఞానేశ్వరి, బొక్క విజయలక్ష్మి, కడలి లక్ష్మి, గూడూరి రేఖ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా 20వ రోజు నిరాహార దీక్ష



నరసాపురం, మేజర్ న్యూస్: నియోజవర్గంలో నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోత్తూరి రామరాజు ఆధ్వర్యంలో20 వ రోజు రిలే నిరాహార దీక్షకొనసాగింది.శనివారం మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు,మొగల్తూరు మండలం పేరుపాలెం నాయకులు సత్తినేని సర్వేశ్వరరావు, సతినేని ఉదయ్ కుమార్, జక్కం శెట్టి రమేష్ ,పి సత్యనారాయణ, సతినేని త్రిమూర్తులు ,కే వెంకటేశ్వరరావు, కొప్పాడ నాగవర్మ ,బొక్క ఏడుకొండలు, చల్ల, పర రామకృష్ణ, వద్దే సూర్య కృష్ణ, చినిమిల్లి నాగేంద్ర, లకు శ్రీను ,చినిమిలి రాధాకృష్ణ ,కట్ట శ్రీను, జి నాగేశ్వరరావు, బి ఏడుకొండలు, సత్యనారాయణ, దోషంపూడి రమేష్, నాగేశ్వరరావు, రామకోటేశ్వరరావు ,రంగారావు, ఇంజటి కిషోర్ కుమార్ ,రంగశెట్టి సత్యనారాయణ, నాగేశ్వరరావు, జంప దొరబాబు, పాల గోపాలం, రేపు పద్మారావు, భుజంగరావు, బసవని నాగవేణి, నాగిడి రాంబాబు, ఎన్ రామకృష్ణ ,ఉద్దారాజు వెంకట సత్యనారాయణ రాజు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ ,జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, షేక్ హుస్సేన్, దొంగ పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగిరిపల్లిలో ప్లేటు గంటలతో మోత మోగిద్దాం



ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసనగా టిడిపి పిలుపు మేరకు శనివారం రాత్రి మండలంలోని పలు గ్రామాల్లో, మండల కేంద్రమైన ఆగిరిపల్లి టిడిపి జెండా స్థూపం దగ్గర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మోత మోగిద్దాం కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా టిడిపి నాయ కులు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, టిడిపి ప్లేట్లు గంటిలతో , బూరలతో మోత మోగించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి జిల్లా నాయకులు, గ్రామ సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలుతదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాడ వాడలా జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలు

పెనుమంట్ర,మేజర్ న్యూస్: ఆచంట నియోజకవర్గం పరిధిలోని ఆచంట పెనుగొండ పెనుమంట్ర మండలాల్లో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.పెనుగొండ మండలం ఇలపర్రు గ్రామంలో, ఆచంట మండలం ఆచంటలో,పోడూరు మండలం పోడూరు గ్రామంలో పెనుమంట్ర మండలం నెగ్గిపూడి గ్రామం నందు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆచంట నియోజకవర్గ పరిశీలుకరాలు, రాజమండ్రి రుడా ఛైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి,మాజీ మంత్రి,జిల్లా పార్టీ అధ్యక్షులుఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా షర్మిల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరికీ ఉచిత కార్పొరేట్ విద్య, ప్రజల వద్దకే కార్పొరేట్ వైద్యం అందించాలని దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. శాసనసభ్యులు రంగనాథరాజు మాట్లాడుతూ భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఆంధ్ర ప్రదేశ్ లోనే సీఎం వైయస్ జగన్ ఇంటింటా ఆరోగ్య సర్వే ప్రవేశపెట్టారని, జగన్ ఆశ ప్రతి ఇంట మెరుగైన వైద్యం అని, నియోజవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రఖ్యాత నిపుణులైన వైద్యులచే అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగానే మందులు పంపిణీ చేస్తారని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నెగ్గిపూడి గ్రామం కార్యక్రమంలో సర్పంచ్ ఎం.ధనలక్ష్మి,, ఎంపీపీ కర్రీ వెంకటనారాయణ రెడ్డి, పెనుగొండ ఏఎంసి ఛైర్మన్ వెలగల మిస్సమ్మ, జడ్పిటిసి గౌరీ సుభాషిని, వార్డు సభ్యులు గుత్తుల సాల్మన్ దొర,కొవ్వూరి



సీతా వెంకట నాగలక్ష్మి, ఉప సర్పంచ్ అల్లం బాలసాయిరెడ్డి, సత్తి విష్ణు రెడ్డి, పెనుగొండ నరసింహమూర్తి,ఎంపిటిసి పెనుగొండ లక్ష్మి,ఎంపీడీవో పి.పద్మజ, ఐసిడిఎస్ పిఓ కృష్ణకుమారి, వైద్యాధికారులు కార్తీక్, ప్రదీప్, సొసైటీ ఛైర్మన్ భాస్కర్ రెడ్డి, రైతు నాయకులు సత్తి వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది నారాయణ,చాందిని, జ్యోతి, ఆయా విభాగాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షను వినియోగించుకోవాలి : జెడ్‌పిటిసి సూరిబాబు



టి.నరసాపురం, మేజర్ న్యూస్ : జగనన్న సురక్షను ప్రజలందరూ వినియోగించు కోవాలని జడ్పీటీసీ సభ్యులు సామంత పూడి బాల సూర్యనారాయణ రాజు తెలిపారు. వెలగపాడు పంచాయతీలోని వీరభద్రం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని శనివారం ఆయన పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పేదల పాలిట వరం అన్నారు. వైద్య శిబిరంలో ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ ఎండి రజావుల్లా, ఎంపీపీ డి లక్ష్మి తహశీల్దార్ జె వి సుబ్బారావు, మెడికల్ ఆఫీసర్ మద్ది ఆంజనేయులు, ఎంపిడీఓ,మంగాకుమారి, ఉమ్మడి తేజ, గంగరాజు, నందియ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం



ఏలూరు, మేజర్ న్యూస్ : స్థానిక శాంతినగర్ శ్రీ చైతన్య పాఠశాలలో ఈ నెల స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం బి హెల్దీ– బి హ్యాపీ పేరిట నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు బి.శివకుమారి తెలిపారు.కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ దంత వైద్య నిపుణులు, ఫ్యాకల్టీ మెంబర్ , లి సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ,విజయవాడలి డా.యార్లగడ్డ .సాయి మేఘన ( ఓరల్ అండ్ మాక్సిల్లో ఫేషియల్ సర్జరీ ,) మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక జీవనంలో ఆరోగ్యంపై అవగాహన, ఉత్తమమైన ఆహారపు అలవాట్లు, మానసిక, శారీరక ,సాంఘికంగా ఆరోగ్యం ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రదర్శించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ విద్యార్థులను ఆద్యంతం ఆలోచింపజేసింది. అంతేగాక ఉత్తమ భవిష్యత్తు నిర్మాణానికి, విద్యార్థి దశలోనే గట్టి పునాది ఏర్పరచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల రీజినల్ ఇన్చార్జ్ (ఏలూరు– పాలకొల్లు) సుంకర పార్థసారథి, జోనల్ అకడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ ఉదయభాస్కర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జోనల్ ఎకడమిక్ డీన్ జె. సంజీవ్ కుమార్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపకారాగారాన్ని తనిఖీ చేసిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి



భీమవరం, మేజర్ న్యూస్ : ప్రత్యేక ఉప కారాగారాన్ని శనివారం భీమవరం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. పవన్ కుమార్ స్థానిక ప్రత్యేక కారాగారాన్ని తనిఖీ చేశారు. జైల్ ప్రాంగణాన్ని పరిశీలించారు. ప్రతి ముద్దాయి కేసు వివరాలు అడిగి తెలుసుకు న్నారు.న్యాయవాది నియమించుకునే స్తోమత లేనివారు మండల న్యాయ సేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సహాయాన్ని ఉపయోగించుకోవాలన్నారు. నేర ప్రవృత్తి ని ప్రేరేపించే వాటిని విడనాడాలన్నారు. కోపం, పగ, ద్వేషం విడనాడి ప్రతి ముద్దాయి క్రమశిక్షణ, పరివర్తన, బాధ్యతతో ఉండాలన్నారు లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ డి. రవి కిరణ్, ఎన్. సుధీర్, ప్రత్యేక ఉప కారాగారం పర్యవేక్షణ అధికారి డి. వెంకట గిరి, ఎ.ఎస్.ఐ జి. కుమార్ స్వామి,జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలు వైద్యం కోసం ఇబ్బంది పడకూడదు

### – ప్రభుత్వ విప్ ముదునూరి




నర్సాపురం, మేజర్ న్యూస్ : ప్రజలు వైద్యం కోసం ఇబ్బందులు పడకుండా చేయి పట్టుకుని నడిపించేలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగిందని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు అన్నారు. పురపాలక సంఘం 18, వ వార్డు లెనిన్ హై స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగి సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.సామాన్యుడు జీవనంలో ఎక్కువగా వైద్యానికి ఖర్చు అవుతుందని చిన్న కుటుంబంలో ఆపద వచ్చి వైద్యం చేయించు కోలేని పరిస్థితుల్లో ఈ రాష్ట్ర ప్రజలు ఉన్న సమయంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ కార్యక్రమమును ప్రవేశపెట్టే రన్నారు.సుమారు 300 రకముల జబ్బులను ఆరోగ్యశ్రీలో చేర్చి వైద్యం చేయించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి అయిన తరువాత ఆరోగ్యశ్రీని మరింత మెరుగుపరిచి 3200 పై చిలుకు జబ్బులకు ఉచితంగా వైద్యం చేయించడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఇక్కడ జరుగుతున్న వైద్య శిబిరంలో 100 రకములకు పైగా మందులు అందుబాటులో ఉంచి వారికి ఉన్న రోగమును బట్టి మందులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ కామన నాగిని, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, కౌన్సిలర్లు కేసరి గంగరాజు వలవల నాని కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ షేక్ బుల్లి మస్తాన్,నాయకులు బర్రె శంకర్. అంద్రా జు చల్లారావు, గోరి సత్తిబాబు, మెడికల్ ఆఫీసర్లు , డాక్టర్లు, స్టాఫ్ నర్సు, ఏఎన్ఎంలు, ట్రైనింగ్ నర్సులు, , ఆశ వర్కర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుని విడుదల చేయాలి

### – తెలుగు మహిళా నేత శ్రీ సంధ్య



ద్వారకా తిరుమల, మేజర్ న్యూస్: మండలంలోని తిమ్మాపురం గ్రామ పంచాయితీ నుండి తెలుగుదేశం పార్టీ మహిళా నాయక కార్యకర్తలు ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ని వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి రాజమండ్రి సెంట్రల్ జైలులో పెట్టించారు. అక్రమ కేసులనుండి వెంటనే విడుదల చేయాలని ఆ చిన్న తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధికి తిమ్మాపురం నుండి తెలుగుదేశం పార్టీ మహిళా నాయక కార్యకర్తలు పాదయాత్ర చేసుకుంటూ వెళ్లి చంద్రబాబు నాయుడు పేరు మీద అర్చనలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళ కార్యనిర్వహణ కార్యదర్శి పొనుకుమాటి శ్రీ సంధ్య తిమ్మాపురం గ్రామ పంచాయతీ మాజీ వార్డు మెంబర్ జన్మభూమి కమిటీ సభ్యురాలు కొత్తపల్లి విజయదుర్గ గోపాలపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తపల్లి సుబ్బారావు తదితర మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య

పశ్చిమ గోదావరి
ఆదివారం,
1అక్టోబర్ 2023



## వారాహి యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**కైకలూరు , మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ సమన్వయ కమిటీ నెంబర్ మొత్త శశిధర్, కొల్లి వరప్రసాద్( బాబి) ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణాజిల్లాలో అక్టోబర్ 1 వ తేదీన అవనిగడ్డలో ప్రారంభమై ఐదవ తేదీన కైకలూరు చేరుతుంది. ఈ యాత్రను విజయవంతం చేయడం కోసం కైకలూరు నియోజకవర్గం లోని నాలుగు మండలాలలో సమావేశాలు ఏర్పాటు చేసి వారాహి యాత్ర విజయవంతంగా పూర్తిచేయాలని జన సైనికులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో కొల్లి బాబి, తోట లక్ష్మి, రాజేశ్వరి, మై గాపుల రామాంజనేయులు, శివ బాబు, శ్రీనివాస్, మణికంఠ, తరుణ్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర విద్యార్థులచే పరిశుభ్రత కార్యక్రమం



నరసాపురం, మేజర్ న్యూస్: మండలంలోని సీతారామపురం గ్రామంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ విద్యార్థిని విద్యార్థులు శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛత హె కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ప్రభుత్వాసుపత్రి ప్రాంగణాన్ని, పరిసరాలను, ఆసుపత్రి ప్రవేశ మార్గాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జాన్ హరిసన్, జి. జేసు ప్రసాద్ బాబు,మెడికల్ కౌన్సిలర్ ఐసిటిసి, డా. వి. స్వామినాథం ఫస్ట్ ఇయర్ హెచ్. ఓ.డి. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి. మాణిక్యాలరావు తదితరులుపాల్గొన్నారు.

## క్యాష్ కౌంటర్‌లో మాత్రమే
# నగదు జమ చేయాలి : ఏపీఎం




**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి వైస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో శనివారం ఎంఎంఎస్ సమీక్షా సమావేశాన్ని మండల ఏపీఎం బొలగాని రామకృష్ణ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో వివో ల పనితీరు గురించి, వీవోఏ ల పనితీరు ను గురించి ఏపిఎం మాట్లాడుతూ ఏపీఎం అందరు వీవోఏ లు తమ పరిధిలో ఉన్న ఎస్ హెచ్ జి గ్రూపులు అన్ని, బ్యాంక్ ఋణాలను, స్త్రీనిధి ఋణాలను, సిఐఎఫ్ ఋణాలను, విఆర్ఎఫ్ తదితర ఋణాలను ,గ్రూపు సభ్యులు నేరుగా బ్యాంక్ క్యాష్ కౌంటర్ లో మాత్రమే చెల్లించేలా చూడాలని,వివో ఏ గ్రూపు మీటింగ్ కు వెళ్ళినప్పుడు,ఆ వివరాలు పరిశీలించి, సభ్యులు చెల్లించిన బ్యాంక్ కౌంటర్ ఫైల్ ను తీర్మానం పుస్తకం లో పిన్ చేసేలా చూడాలని తెలిపారు. ప్రతి నెలా వివో ఏ లు తమ పరిధిలో ఉన్న ఎస్‌హెచ్‌జి గ్రూపులు అన్ని బ్యాంకు లలో మాత్రమే కట్టినట్లుగా, బ్యాంక్ రసీదు ఆధారాలతో ధ్రువీకరణ చేయాలని,అలాగే ఎస్ హెచ్‌జి సభ్యులు బ్యాంక్ ఋణాలు బ్యాంక్ క్యాష్ కౌంటర్‌లో మాత్రమే చెల్లించేలా చూడాలి, అలా కాకుండా బ్యాంకు లలో ఉన్న బీసీ లకు కట్టమని,బ్యాంకు వారు చెప్పినా సరే,బీసీ లకు కట్టకుండా బ్యాంక్ క్యాష్ కౌంటర్ లోనే కట్టేలా చూడాలని అన్నారు. ఏలూరు జిల్లా స్త్రీనిధి ఏజీఎం శశి కుమార్ మాట్లాడుతూ అక్టోబర్ నెల నుండి స్త్రీనిది ఋణాలను పేటీఎం మిషన్ లో,ఆన్లైన్ లో,గూగుల్ పే, ఫోన్ పే, ఎటిఎం ద్వార ఆన్లైన్‌లో చెల్లింపు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కోశాధికారి మున్నీ, స్త్రీనిధి మేనేజర్ గోపినాద్, ఎల్‌సిసీసీ ప్రసాద్,సీసీలు వెంకటరత్నం, లక్ష్మీ, అరుణకుమారి, భాగ్యలక్ష్మి, సిబ్బంది రాంబాబు, రజిత, అన్ని గ్రామాల వివో ప్రెసిడెంట్ లు, వీవోఏ లు తదితరులు పాల్గొన్నారు.

## వివి ప్యాట్‌లను పరీక్షించండి

– జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



**ఏలూరు, మేజర్ న్యూస్ :** జిల్లాకు అందిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిపాట్ లను ఆక్సిప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఈవిఎం గోదాం ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాకు కేటాయించిన 5560 బ్యాలెట్ యూనిట్లు, 4340 కంట్రోల్ యూనిట్లు, 5210 వివిపాట్ యంత్రాల పనితీరును ఆక్సిప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్ పద్ధతిలో స్కానింగ్ విధానం ద్వారా పరిశీలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గతంలో జిల్లాకు కేటాయించిన 10 వేల 564 ఈవిఎం మిషన్లను దశల వారీగా హైదరాబాద్ లోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట బిజెపి కి చెందిన నెరుసు నెలరాజా, బిఎస్పి పార్టీ కి చెందిన సిర్రా భారత్ కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ చల్లన్న దొర , ప్రభృతులు పాల్గొన్నారు.

## 2 జరిగే స్వచ్ఛతా హే సేవలో భాగస్వామ్యం కావాలి

– నగర కమిషనర్ ఎస్.వెంకటకృష్ణ



**ఏలూరు, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని నగర కమిషనర్ సంక్రాంతి వెంకటేశ్వర తెలిపారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం పై కమిషనర్ శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీన గాంధీజీ 154వ జయంతి పురస్కరించుకుని స్థానిక ఏ. ఎస్. ఆర్ స్టేడియంలో స్వచ్ఛతహే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ నగరం ప్రాముఖ్యతను ప్రచారం చేస్తూ సంపూర్ణ పారిశుద్ధ్యం పై అవగాహన కల్పిస్తామన్నారు నగరంలోని ప్రతి పౌరుడు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సీనియర్ సిటిజన్స్ తన మన బేధం లేకుండా ఒక గంట పాటు శ్రమదానం కార్యక్రమం లో పాల్గొనాలన్నారు. స్వచ్ఛతా హే సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం,, పారిశుధ్యం పై అవగాహన , డ్రైనేజీల నిర్వహణ, చెత్త తొలగింపు, చెత్త నుండి సంపదను సృష్టించడం వంటి కార్యక్రమాలు నిర్వహించమన్నారు. పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత మన జీవన శైలిలో భాగం కావాలన్నా రు. గాంధీ జయంతి రోజు నిర్వహించే కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ , సెల్ఫీ చాలెంజ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 8.30 నుంచి 9.30 వరకు స్వచ్ఛతా హే సేవ కార్యక్రమం ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కమిషనర్ వెంకటకృష్ణ పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన సౌకర్యాలు



**టి.నరసాపురం,మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాల ల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యులు సామంత పూడి బాల సూర్యనారాయణ రాజు తెలిపారు. టి నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన బాలికల టాయిలెట్స్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రధానోపా ధ్యాయులు బిఎల్ స్వామి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వం చేపట్టిన నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోదుగు సునంద, దేవరపల్లి సీతారామయ్య, కన్నం సర్వేశ్వరరావు, ఎంపీటిసి బాలయ్య, ఉపాధ్యాయులు ఆర్‌విజి కృష్ణా రావు,కె కుటుంబరావు, కెవినరేంద్ర, ఎన్ఏసుబాబు,జెనెప్రూ, బిశ్యామ్‌ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ జగనన్న లక్ష్యం

- వైద్య పరీక్షలు చేయించుకున్న ఎమ్మెల్యే బాలరాజు
- గిరిజనులకు నాణ్యమైన వైద్యం అందించాలి
- నువ్వు నేను ఉంటే సరిపోతుందా
- ఎంపీడీవో పై ఎమ్మెల్యే ఆగ్రహం

**బుట్టాయిగూడెం : మేజర్ న్యూస్:** ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు స్పష్టం చేశారు. మండలంలోని రాజనగరం గిరిజన సంక్షేమ పాఠశాల వద్ద ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని శనివారం బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు నాటు వైద్యానికి స్వస్తి పలికేలా అవగాహన కల్పించాలని బాలరాజు వైద్య అధికార సిబ్బందికి సూచించారు. గిరిజనులు నాటు వైద్యంపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పై గిరిజనులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. :- నువ్వు నేను ఉంటే సరిపోతుందా : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రారంభ కార్యక్రమానికి ప్రజలు ఎవరూ లేకపోవడంతో ఎమ్మెల్యే బాలరాజు ఎంపీడీవో పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఎవరూ లేకుండా నువ్వు నేను ఉంటే సరిపోతుందా అంటూ అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీ పరిధిలో 549 మందిని గుర్తించారని అందులో




100 మందిని కూడా తీసుకురాకపోతే ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు ఎలా తెలుస్తాయని బాలరాజు అన్నారు. ప్రారంభం రోజునే ప్రజలు లేకపోతే ఎలా అంటూ ప్రశ్నించారు. అప్పటికప్పుడు వాలంటీర్లు గ్రామాల్లోకి వెళ్లి గుర్తించిన రోగులను తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం శాంతి, జడ్పిటిసి మొడియం రామ తులసి, వైస్ ఎంపీపీ గుగులోతు మోహనరావు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీ, సొసైటీ అధ్యక్షులు ఆరేటి సత్యనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ సయ్యద్ బాజీ, కోట రామచంద్రపురం సర్పంచ్ ఉయికే బుజ్జి, అచ్చయ్యపాలెం సర్పంచ్ కోర్స వెంకటేశ్వరరావు, డిప్యూటీ డిఎంహెచ్వో మేరీ కేతర్, ఎంపీడీవో వేణుగోపాల రెడ్డి, తాహసిల్దార్ శార శాంతి ఈవోపీఆర్డి శ్రీహరి వైఎస్ఆర్సిపి నాయకులు కారం రమణ తదితరులు పాల్గొన్నారు.

## పోయిన సొమ్ము స్వాధీనం చేసుకుని అప్పగించిన పోలీసులు



**ఆగిరిపల్లి, మేజర్ న్యూస్ :** ఆగిరిపల్లి లో శనివారం సరుకుల దుకాణానికి వచ్చి, పర్సు అక్కడ మర్చిపోయిన వీరపనేని గూడెం గ్రామానికి చెందిన గుర్రం రాములమ్మ మందులు తీసుకుందామని మందులు షాపుకు వెళ్లి,తిరిగి సరుకుల దుకాణం దగ్గరకు వచ్చేసరికి తన పర్సులో సరుకుల కోసం ఉంచిన 14వేల రూపాయల నగదు పోయిందని ఆగిరిపల్లి పోలీసులను సంప్రదించగా,తక్షణం స్పందించిన ఆగిరిపల్లి ఎస్సై ఎన్ చంటిబాబు,కానిస్టేబుల్ అశోక్ సహాయంతో సీసీ కెమెరాలు పరిశీలించి, కల్లటూరు గ్రామానికి చెందిన దినసరి కూలీ తీసుకున్నాడని గుర్తించి, అతనికి కౌన్సెలింగ్ ఇచ్చి, అతని వద్ద నుండి 14 వేల రూపాయలు నగదును గుర్రం రాములమ్మకి ఇప్పించారు. ఈ సందర్భంగా రాములమ్మ మాట్లాడుతూ పోలీసులు పోయిన నగదును తక్షణమే రికవరీ చేయకపోతే,తన మేనకోడలు ఫంక్షన్ ఆగిపోయేదని, ఇప్పుడు సంతోషంగా శుభకార్యం జరుపుకుంటామని తెలిపారు. ఆగిరిపల్లి సెంటర్లో ఈ విషయంపై ప్రజలు మరియు రాములమ్మ పోలీసులు చేసిన కృషి పట్ల తన ఆనందాన్ని వెలిబుచ్చారు.

## చిన్న వెంకన్న సన్నిధిలో జాతీయ బీసీ మహిళ అధ్యక్షురాలు పద్మలత



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయ సన్నిధికి శనివారం ఉదయం జాతీయ బీసీ మహిళ అధ్యక్షురాలు అనుసూరి పద్మలత విచ్చేసి స్వామి వార్లను పద్మావతి అలివేలు మంగమ్మ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు చే వేద ఆశీర్వచనాలు పొంది స్వామివారి తీర్థప్రసాదాలను అందుకున్నారు. ఈ క్రమంలో బీసీ నాయకులు పరసా వీర్రాజు, మిడత చందు, పి శ్రీనివాస్, చిట్టి బొమ్మ వరప్రసాద్, మండల బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు ‘జగన్‘కు మోత మోగిస్తారు






– టిడిపి నేత కాపా శ్రీనివాసరావు

**నూజివీడు, మేజర్ న్యూస్ :** అధికార మదంతో కళ్ళు మూసుకుపోయిన జగన్ ప్రభుత్వం కళ్ళు తెరిచేలా రాష్ట్ర ప్రజలు మోత మోగిస్తారని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రావిచర్ల సర్పంచ్ కాపా శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మోత మోగిద్దాం కార్యక్రమాన్ని నూజివీడు లోని ఎన్టీఆర్ భవన్, రవిచర్ల గ్రామాలలో శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా విజిల్ తో, డప్పు వాయిద్యాలతో చంద్రబాబు అరెస్టు కు నిరసనగా నిరసన తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై బురద జల్లి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే జగన్ రెడ్డి కుట్రలు కుతంత్రాలు పన్నుతున్నారనీ, తెలుగుదేశం పార్టీ నాయకుల పై తమ అధినాయకుడిపై పెట్టిన కేసుల్లో విచారణ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని జగన్ పై ఉన్న కేసుల విషయంలో తప్పించుకు తిరుగుతున్న జగన్ రెడ్డి విచారణకు సిద్ధంగా ఉన్నారా అంటూ కాపా ప్రశ్నించారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఒక్కసారిగా తాము ఉన్న ప్రదేశాలలో శబ్దం చేయడం ద్వారా చంద్రబాబు కు తమ సంఘీ భావం తెలుపుతున్నారన్నారు. జగన్ దోపిడీ అరాచకాలతో ప్రజలు విసిగిపోయారని రాష్ట్ర విభజన సమయంలో 16 వేల కోట్ల రూపాయల బడ్జెట్ తో ఉన్న రాష్ట్రం కేవలం ఐదు సంవత్సరాల లో మిగులు విద్యుత్ ఉద్యోగ ఉపాధి రంగాలలో ముందుందన్నారు. అయితే ప్రస్తుతం అనా పక్క రాష్ట్రం తెలంగాణ కంటే వెనకబడిపోయామని రాష్ట్రంలో జగన్ రివర్స్ పాలన చేస్తూ అన్ని రంగాలను వెనక్కి నెట్టారన్నారు. పోలవరం పరిశ్రమలు ఐటి గురించి అధికార నాయకులు ఎక్కడ మాట్లాడరు. మాట్లాడితే పోలీసులను అడ్డంపెట్టి అక్రమ కేసులతో ఇబ్బంది పెడుతున్నారన్నారు. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం లా బయటకు వస్తారని కాపా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పోషక విలువలు కలిగిన ఆహారంతో ఆరోగ్యం



**భీమడోలు , మేజర్ న్యూస్ :** శుచి ,శుభ్రతతో తయారుచేసిన పోషక విలువల గల వంటకాలను తీసుకోవడం ద్వారా విద్యార్థులు ఆరోగ్య వంతులుగా , కొనసాగవచ్చునని , ఫాస్ట్ ఫుడ్లకు బదులుగా ఈ తరహా వంటకాలను తీసుకోవటమే పూర్వీకుల ఆరోగ్య రహస్యమని భీమడోలు శ్రీ చైతన్య పాఠశాలలో ప్రిన్సిపాల్ డి .సోహిని తెలిపారు. పాఠశాలలో ప్రతి నెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ నెలకు గాను సాంప్రదాయ విలువలతో కూడిన వంటకాల తయారీ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు బి- హెల్దీ- బి- హ్యాపీ పేర నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ప్రారంభించారు .కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తమ ఇంటి వద్ద తయారు చేస్తే తెచ్చిన సాంప్రదాయ విలువలు గల వంటకాలను ఇతర విద్యార్థులతో పంచుకున్నారు .ఉపాధ్యాయులు, సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న జీవ శాస్త్రం పాఠశాల ఓ ఎస్ డి కె. రామకృష్ణ సాంప్రదాయ తయారీ వంటకాలలో గల పోషక విలువలు ,అవి తీసుకోవడం ద్వారా ఆరోగ్య పరిరక్షణకు అందే విటమిన్లు ఇతర అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ వి భార్గవ కిరణ్, ఎ.ఓ. ముఖేష్ ,ఆర్.ఐ. పార్థసారథి ,అకడమిక్ కోఆర్డినేటర్ ఉదయ భాస్కర్ పాల్గొన్నారు.

## యల్ బి చర్ల ప్రభుత్వ ఆసుపత్రిని పున ప్రారంభించాలి - అఖిలపక్షం



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద పట్నపు వెంకటస్వామి చల్లమ్మ గార్ల ప్రభుత్వ ఆసుపత్రి మర మత్తుల పనులు పూర్తిచేసి పున ప్రారంభించాలని,మంజూరైన మెడికల్ ల్యాబ్ పనులను వెంటనే చేపట్టాలని అఖిల పాక్ష పార్టీలు ఆధ్వర్యంలో ధర్నానిర్వహించారు.శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి సి పి ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు హాజరై మాట్లాడుతూ సంవత్సరం క్రితం ఆసుపత్రి మరమ్మత్తు పేరుతో పక్కనే ఉన్న లేసు భవనంలోకి మార్చడం జరిగింది. కానీ ఇక్కడ రోగులకు కనీస సౌకర్యాలు లేవు పురిటి నొప్పులతో వచ్చే గర్భిణీ స్త్రీలు ఈ భవనం హాలులోనే పురుడు పోయడం జరుగుతుందని ఇది చాలా బాధ కారం అని అన్నారు. తెలుగు దేశం పార్టీ నాయకులు బైనపాలెం శివ శంకర్ మాట్లాడుతూ ఆసుపత్రి మరమత్తులు పనులు పూర్తి చేసి పున ప్రారంభించాలి. లేని పక్షంలో గ్రామస్తులతో కలిసి ఆందోళం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి పి యం పార్టీ మండల కార్యదర్శి జల్లి రామమోహనరావు, జనసేన పార్టీ నాయకులు కె . సంజీవరావు, కె. సుబాకర్,అచ్చెర్ల నాగ ప్రసాద్ టిడిపి నాయకులు గుబ్బల వీర స్వామి టి. నాగేశ్వరరావు ,ఆడబాల పుల్లయ్య సి పి యం నాయకులు గుత్తుల శ్రీరామ మూర్తి, గుబ్బల నాగేశ్వర రావు గుత్తుల శ్రీరామ చంద్రుడు, వాటాల ధనుజయ ,కె. శ్రీను గుబ్బల మనేశ్వరరావు మల్లుల పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## 2.16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

– జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి

**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లాలో రబీ 2022 -2023 పంట కాలంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రూ. 442 కోట్ల విలువ గల 2.16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమును 31399 మంది రైతుల నుండి సేకరించడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని 98 రైస్ మిల్లులకు, ఇతర జిల్లా రైస్ మిల్లులకు ఆన్ లైన్ ద్వారా ధాన్యమును మర ఆడించుటకు తరలించడం జరిగిందన్నారు. రబీ సీజన్ లో ప్రతికూల వాతావరణం కారణంగా రాష్ట్రంలో అకాల వర్షాలకు తడిసిపోయిన, మొలకెత్తిన ధాన్యం సైతం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు.

ధాన్యము నాణ్యత కొంత దెబ్బతిన్నప్పటికీ జిల్లా యంత్రాంగము దిశానిర్దేశాల మేరకు జిల్లాలోని రైస్ మిల్లులకు, ఇతర జిల్లా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరిగిందన్నారు.రైతుల వద్ద నుంచి సేకరించినటువంటి 2.16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమును రైస్ మిల్లు వారిచే మర ఆడించి బియ్యముగా మార్చిన మొత్తము 1.44 లక్షల మెట్రిక్ టన్నులు, అనుసంధానం చేసిన గోదాములు అనగా



భారత ఆహార సంస్థ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, ఏలూరు వారు గడువు సెప్టెంబర్ 30 తేదీ లోపునే పూర్తిగా సేకరించడము జరిగినదన్నారు.